సాక్షి చిత్తూరు

మంగళవారం । 13 । ఫిబ్రవరి । 2024



ట్యాబ్.. హ్యాట్సాఫ్!

ప్రభుత్వ పాఠశాలల్లోని 8వ తరగతి విద్యార్థులకు అందించిన ట్యాబ్‌లపై పిల్లల ఆనందం. - 8లో



క్షయ నిర్మూలనే లక్ష్యం

జిల్లాలో క్షయ నిర్మూలనే లక్ష్యంగా వైద్య సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని డీఐఓ రవిరాజు తెలిపారు. - 8లో



హత్య కేసులో నిందితుల అరెస్ట్

నగరి పట్టణం నెత్తంకండ్రిగ లక్ష్మీపురంలో ఇటీవల జరిగిన హత్య కేసును పోలీసులు 9రోజుల్లోనే ఛేదించారు. - 8లో

న్యూస్‌రీల్

జగనన్న వెంటే జనం



విలేకర్లతో మాట్లాడుతున్న ఎంపీ రెడ్డెప్ప, పక్కన సునీల్‌కుమార్

కాణిపాకం(యాదమరి) : రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే జనం ఉన్నారని, మళ్లీ వైఎస్సార్‌సీపీనే గెలిపిస్తారని ఎంపీ రెడ్డెప్ప స్పష్టం చేశారు. సోమవారం కాణిపాకంలో వినాయకస్వామిని దర్శించుకున్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త సునీల్‌కుమార్‌తో కలిసి విలేకర్లతో మాట్లాడారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ జగనన్న నెరవేర్చారన్నారు. కులాలు, మతాలు, పార్టీలు చూడకుండా అర్హులందరికీ నవరత్న ఫలాలు అందించారని వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు గంపగుత్తగా ఓట్లేసేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. అయితే చంద్రబాబు అధికార కాంక్షతో అందరి కాళ్ల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. ఎన్నికల నేపథ్యంలో మళ్లీ తప్పుడు హామీలతో మోసం చేసేందుకు వస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబును ఎట్టి పరిస్థితుల్లోనూ జనం నమ్మరని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాం కాబట్టే ధైర్యంగా ప్రజల్లోకి వెళుతున్నామని తెలిపారు. ఎల్లోమీడియా సహకారంతో టీడీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను చూసి అందరూ నవ్వుకుంటున్నారని వివరించారు.

ట్యాబ్‌ల వినియోగంపై శిక్షణ



మాట్లాడుతున్న జిల్లా ఐఈ కో–ఆర్డినేటర్ ప్రభాకర్‌వర్మ

చిత్తూరు కలెక్టరేట్ : చిత్తూరు బాలాజీనగర్‌లోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఐఈఆర్‌పీలకు ట్యాబ్‌ల వినియోగంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఐఈ కన్సల్టెంట్ నరసింహం, అసిస్టెంట్ ఐఈ కో–ఆర్డినేటర్ అమ్మినాయుడు నేతృత్వంలో శిక్షణ ఇచ్చారు. జిల్లా ఐఈ కో–ఆర్డినేటర్ ప్రభాకర్‌వర్మ మాట్లాడుతూ భవిత కేంద్రాల్లోని విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. భవితా కేంద్రాలలో డిజిటల్ విద్యావిధానం అమలు చేయడం గొప్ప విషయమన్నారు. విభిన్నప్రతిభావంతులు ట్యాబ్‌లను సక్రమంగా వినియోగించేలా ఐఈఆర్‌పీలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ట్యాబ్‌ల వినియోగంలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం అధికారులు ట్యాబ్‌లను ఎలా వినియోగించాలి అనే అంశంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి జయప్రకాష్ పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా నాగ దేవతల ప్రతిష్ఠ



నాగ దేవతలకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

కాణిపాకం(యాదమరి): కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో సోమవారం వేదపండితులు శాస్త్రోక్తంగా నాగ దేవతలను ప్రతిష్ఠించారు. స్వామివారి ప్రధాన ఆలయంలో అద్దాల మండపం వెనుక భాగంలో వేకువజామున 4 నుంచి 5 గంటల లోపు గణపతి పూజ, పుణ్యాహవచనం కలశ స్థాపన చేసి, వేదమంత్రాల నడుమ హోమం నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి కలశ ఉద్వాసన చేపట్టి, నాగ దేవతలు ప్రతిష్ఠించి పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ బాబు పాల్గొన్నారు.

ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ వేగవంతం

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం క్యాంప్ కార్యాలయం నుంచి ఆయన క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్‌లో తప్పిదాలు చోటు చేసుకోకూడదని స్పష్టం చేశారు. కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు, అభ్యంతరాల నివేదికను రిటర్నింగ్ అధికారులు ఈ నెల 15వ తేదీన కలెక్టరేట్‌కు పంపాలన్నారు. ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ వేగవంతం చేయాలని సూచించారు. తర్వాత ఈకేవైసీ కచ్చితంగా చేయాలని చెప్పారు. రీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, డీఎంహెచ్‌ఓ ప్రభావతీదేవి పాల్గొన్నారు.

దీవెన దివ్వెలు!

విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.. విద్యార్థుల ఉన్నత చదువులకు సైతం అండగా నిలుస్తోంది.. జగనన్న విద్యాదీవెన కింద ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తోంది..ఆర్థిక ఇబ్బందులతో విద్యకు దూరం కాకుండా సకాలంలో నగదు జమ చేస్తోంది.. పేద పిల్లల బంగారు భవితకు చిత్తశుద్ధితో పనిచేస్తోంది.. ఉన్నత విద్యావంతులతో కూడిన నవ సమాజ నిర్మాణానికి బాటలు వేస్తోంది.. నిరుపేద తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తోంది.





- పేద విద్యార్థుల భవితకు ప్రభుత్వం చేయూత
- జగనన్న విద్యాదీవెన కింద ఫీజు రీయింబర్స్‌మెంట్
- పిల్లల ఉన్నత చదువుకు సహకారం
- ఒక్క కుప్పం నియోజకవర్గంలోనే 20,168 మందికి లబ్ధి
- విడతల వారీగా రూ.33.27 కోట్లు జమ

కుప్పం : జిల్లాలోని కరువు ప్రాంతమైన కుప్పం నియోజకవర్గం ఇదివరకు అన్ని రంగాల్లోనూ వెనుకబడి ఉండేది. 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు పాలనలో సైతం వలస బతుకులతో కొట్టుమిట్టాడేది. గత టీడీపీ హయాంలో పేద తల్లిదండ్రులు తమ పిల్లలకు ఫీజులు కట్టలేక చదువు మాన్పించేవారు. కూలీలుగా మారిన విద్యార్థులు ఉదయం 5 గంటలకే తయారై పొట్ట చేతపట్టుకుని బెంగళూరుకు వెళ్లేవారు. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నిరుపేద విద్యార్థుల ముఖంలో వెలుగు వచ్చింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో చదువుకోవాలనే ఆశ చిగురించింది. నాడు–నేడు కింద కార్పొరేట్ హంగులతో సిద్ధమైన సర్కారు బడి వారికి స్వాగతం పలికింది. జగనన్న గోరుముద్ద పేద పిల్లల కడుపు నింపింది. అమ్మ ఒడి పథకం తల్లిదండ్రులకు బాసటగా నిలిచింది. విద్యాకానుక నవీన కాంతులు తీసుకువచ్చింది. అయితే సీఎం వైఎస్ జగన్ అక్కడితో ఆగలేదు. పేద విద్యార్థులు ఎలాంటి ఇబ్బంది పడకుండా ఉన్నత చదువులు అభ్యసించాలని సంకల్పించారు. అందులో భాగంగా జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు అమలు చేస్తున్నారు. ఒక్క కుప్పం నియోజకవర్గంలోనే విద్యాదీవెన పథకం కింద సుమారు 20,168 మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం విడతల వారీగా రూ.33.27 కోట్లను అందించింది. అదీ.. ప్రకటించిన తేదీ ప్రకారం సకాలంలో లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తోంది. దీంతో పేదల బతుకుల్లో వెలుగుల నిండాయి. సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

కుప్పం నియోజకవర్గ సమాచారం

మండలం	లబ్ధిదారుల సంఖ్య	అందించిన మొత్తం (రూ.కోట్లలో)
కుప్పం	8,122	14.2
గుడుపల్లె	2,988	4.3
శాంతిపురం	4,071	7.5
రామకుప్పం	4,357	7.2

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



మా తల్లిదండ్రులకు ఫీజులు చెల్లించే పరిస్థితి లేదు. ప్రభుత్వ సహకారం లేకుంటే నా చదువు ఆగిపోయేది. ముఖ్యంగా జగనన్న విద్యాదీవెన కారణంగానే నేను పలమనేరులోని పాలిటెక్నిక్‌లో డిప్లొమా ద్వితీయ సంవత్సరం చదువుకుంటున్నా. నచ్చిన విద్యను ఎలాంటి కష్టం లేకుండా ఇష్టంగా అభ్యసిస్తున్నా. మాకు సకాలంలో ఫీజు రీయింబర్స్ చేస్తూ ప్రభుత్వం చేయూతనందిస్తోంది. మాకు ఇంత సాయం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు.

– యువరాణి, పాలిటెక్నిక్ విద్యార్థిని, కంగుంది

ఇబ్బంది లేకుండా..



మా తల్లిదండ్రులు మమ్మల్ని ఉన్నత చదువులకు పంపేందుకు కష్టపడేవారు. కానీ నేను మంచి ఉద్యోగంలో స్థిరపడాలన్నదే వారి కల. అయితే ఫీజుల చెల్లించే స్తోమత మాకు లేదు. ఆ సమయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న విద్యాదీవెన పథకం మాకు ఎంతగానో ఉపయోగపడుతోంది. ప్రభుత్వ సహకారంతో బీఎస్సీ చదువుకుంటున్నా. మాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జగనన్నే మా ఫీజు చెల్లించేస్తున్నారు. అందుకే తల్లిదండ్రుల స్వప్నం సాకారం చేసేందుకు కష్టపడి విద్యను అభ్యసిస్తున్నా.

– జ్ఞానేశ్వరి, బీఎస్సీ విద్యార్థిని, పైపాళ్యం

ధైర్యంగా విద్యాభ్యాసం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుణ్యమా అని ధైర్యంగా ఉన్నత చదువులు అభ్యసిస్తున్నాం. జగనన్న విద్యాదీవెన పథకం కింద సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తుండడంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడంలేదు. సర్కారు సాయంతోనే నారాయణ వంటి కార్పొరేట్ కళాశాలలో చదువుతున్నా. ప్రస్తుతం బీఫార్మసీ ద్వితీయ సంవత్సరంలో ఉన్నా. ఉన్నత విద్యను పూర్తి చేసి తల్లిదండ్రులకు నావంతు అండగా ఉంటా. ఇదంతా జగనన్న కారణంగానే జరుగుతోంది. ముఖ్యమంత్రి రుణం తీర్చుకోలేనిది.

– శ్రీసాయి, బీఫార్మసీ విద్యార్థిని, మల్లానూరు

కల నెరవేరుతోంది



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న విద్యాదీవెన కారణంగా బీటెక్ చదవాలన్నా నా కల నెరవేరుతోంది. మా తల్లిదండ్రులకు ఫీజు చెల్లించే స్తోమత లేకపోవడంతో బీటెక్ చదవలేనేమో అనే సంశయం ఉండేది. జగనన్న ప్రభుత్వంలో ధైర్యంగా విద్యాభ్యాసం చేసుకునే వెసులుబాటు వచ్చింది. ప్రభుత్వ సహకారంతో ప్రస్తుతం మదనపల్లెలోని ఎంఐటీఎస్ కళాశాలలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్నా.

– కిరణ్‌కుమార్, బీటెక్ విద్యార్థి, చందం

పేదల పాలిట వరం



ప్రభుత్వం అందిస్తున్న విద్యా పథకాలు పేదల పాలిట వరంగా మారాయి. ప్రధానంగా విద్యాదీవెన పథకం అమలు చేస్తుండడంతో మా చదువు ఇబ్బంది లేకుండా సాగుతోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కారణంగా నాతో ఎందో పేద విద్యార్థులు ఉన్నతంగా చదువుకుని అత్యున్నత ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారు. జగనన్న దార్శనికతకు ఇది నిదర్శనం. ముఖ్యమంత్రి సాయంతోనే నేను సిద్ధార్థ కళాశాలలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్నా. జగనన్నకు ఎప్పటికీ రుణపడి ఉంటా.

– రష్యా, బీటెక్ విద్యార్థి, కొటాలూరు

మేలు మరువలేం



గతంలో డిగ్రీ చదవాలంటే మాలాంటి పేదలకు కలగానే ఉండేది. తల్లిదండ్రులు స్తోమత లేక పనులకు పంపేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారింది. జగనన్న విద్యా రంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పుల్లో విద్యాదీవెన ప్రధానమైంది. దీంతో తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గింది. పిల్లలను ఉన్నత చదువులకు ప్రోత్సహిస్తున్నారు. మేము కూడా బాధ్యతగా చదువుకుని ఉన్నత శిఖరాలకు బాటలు వేసుకుంటున్నాం. జగనన్న సాయంతోనే నేను కుప్పం డిగ్రీ కళాశాలలో బీకామ్ చదువుతున్నా. ముఖ్యమంత్రి చేసిన మేలును ఎన్నటికీ మరువలేం.

– మణికంఠ, డిగ్రీ విద్యార్థి, కేడీపల్లె

ఆదర్శవంతంగా అభివృద్ధి

పులిచెర్ల(కల్లూరు) : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఆదర్శవంతంగా అభివృద్ధి పనులు సాగుతున్నట్లు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం పులిచెర్ల మండలంలో సుమారు రూ.60 కోట్ల అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం నారాయణస్వామితో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ముందుగా రూ.5లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 2 ఆర్‌ఓ ప్లాంట్లు, ప్రహరీగోడ, రూ.50.0లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ భవనం, రూ.3లక్షల వ్యయంతో 2 బస్ షెల్టర్లు, రూ.3.29 కోట్లతో నిర్మించిన 6 విద్యుత్ సబ్‌స్టేషన్లు, రూ.23.94లక్షలతో సిద్ధం చేసిన 7 రైతు భరోసా కేంద్ర భవనాలు, రూ.20.80లక్షలతో నిర్మించిన 8 హెల్త్ సెంటర్లు, రూ.43.60 లక్షలతో 6 సచివాలయాలు, రూ.1.50 కోట్లతో నిర్మించిన షాదీ మహల్‌ను ప్రారంభించారు. అలాగే రూ.27.88కోట్లతో నిర్మిచనున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల భవనానికి భూమి పూజ చేశారు. అనంతరం మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ మహాత్మాగాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారన్నారు. ప్రజల ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలందించేందుకు సచివాలయాలు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పుంగనూరు నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని వెల్లడించారు. ప్రతి గ్రామానికి రోడ్డు వేయించామని, వాటర్ ట్యాంకులు నిర్మించామని, ఇతర మౌలిక వసతులను పకడ్బందీగా కల్పించామని వివరించారు. ఇంటింటికీ క్రమం తప్పకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందని, రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించి వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ షణ్మోహన్, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు పోకల అశోక్‌కుమార్, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్, పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, రెడ్డీశ్వరరెడ్డి, జిల్లా ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ మురళీమోహన్‌రెడ్డి, వల్లివేడు రాజారెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, ఎస్ఎస్ రెడ్డి, ప్రకాష్, పోకల చంద్ర, షుకూర్, ముర్వ బాషా, నాగరాజప్రసాద్, రాయల్‌మోహన్ పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలన



లబ్ధిదారులకు మెగా చెక్ అందిస్తున్న మంత్రి రోజా

పుత్తూరు : పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని మంత్రి రోజా తెలిపారు. సోమవారం పుత్తూరులో నిర్వహించిన నాలుగో విడత వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీలో ఆమె పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మొన్న పెంచిన పింఛన్ పండుగ, నేడు ఆసరా, రేపు చేయూత ఇలా ప్రతిరోజూ పండుగే అన్నారు. మహిళల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ఏకైక సీఎం మన జగనన్న మాత్రమేనని కొనియాడారు. మహిళా సంఘ సభ్యులకు రుణవిముక్తి కల్పించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 7.97 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని 78.76 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు, 4 విడతల్లో రూ.25,570 కోట్లు పంపిణీ చేశారని వెల్లడించారు. ఒక్క పుత్తూరు పరిధిలోని 1,243 సంఘాల్లోని 11,897 మంది మహిళలకు రూ.45.39 కోట్లు అందించారని వివరించారు. మహిళలకు రుణ మాఫీ చేస్తానని చెప్పి 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తర్వాత మోసం చేశారని తెలిపారు. ఇప్పుడు ఎన్నికలు వస్తుంటే మళ్లీ మాయచేసేందుకు చంద్రబాబు తప్పుడు హామీలు ఇస్తున్నారని ఆరోపించారు. జగనన్న పాలనలో జరిగిన అభివృద్ధిని తాము చూపిస్తామని, చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో ఏం అభివృద్ధి చేశారో చెప్పడానికి ముందుకు రావాలని సవాల్ విసిరారు. రాష్ట్రాన్ని ముక్కలు చేయడమే కాకుండా, వైఎస్సార్ పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చి దారుణంగా అవమానించిన కాంగ్రెస్ పార్టీలో చేరిన షర్మిల తీరు సరికాదన్నారు. దివంగత నేత వైఎస్సార్ ఆత్మ క్షోభించేలా షర్మిల వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో పార్టీని మూసేసి, ఇక్కడికి వచ్చి ప్రత్యేక హోదా కోసం పనిచేస్తున్నానంటున్న షర్మిల మాటలను ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని, చంద్రబాబు స్క్రిప్ట్ చదువుతూ జగనన్నపై విషం చిమ్ముతోందని ఆరోపించారు. అన్ని వర్గాల వారికి మంచి చేస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా, తనను నగరి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ జ్యోతి, మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి, ఎంపీడీఓ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ ఏ.హరి, వైస్ చైర్మన్లు డి.శంకర్, డి.జయప్రకాష్, ఎంపీపీ మునివేలు, వైఎస్ ఎంపీపీ మునస్వామి రెడ్డి, ఎంఎల్ఓ దిలీప్, మెప్మా మేనేజర్ ప్రమీల పాల్గొన్నారు.

సత్వరమే సమస్యల పరిష్కారం



అర్జీలు స్వీకరిస్తున్న డ్వామా పీడీ రాజశేఖర్



ప్రజల సమస్యలు వింటున్న ఎస్పీ జాషువా

చిత్తూరు కలెక్టరేట్ : స్పందనలో ప్రజలు అందించే ప్రతి అర్జీని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డ్వామా పీడీ రాజశేఖర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన వినతులు స్వీకరించారు. డ్వామా పీడీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందనలో అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను అలసత్వం వహించకుండా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో మొత్తం 212 అర్జీలు వచ్చినట్లు కలెక్టరేట్ అధికారులు వెల్లడించారు. ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీప్రసన్న, డిప్యూటీ కలెక్టర్ భవానీ పాల్గొన్నారు.


పోలీస్ 'స్పందన'కు 18 వినతులు

చిత్తూరు అర్బన్ : స్పందనలో ప్రజలు అందించే వినతుల పరిష్కారంలో అలసత్వం వహించకూడదని ఎస్పీ జాషువా ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ స్పందనలో నమోదయ్యే ఫిర్యాదులన్నింటినీ చట్టప్రకారం విచారించి నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలన్నారు. స్పందనలో మొత్తం 18 ఫిర్యాదులు అందినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎస్పీ ఆరీఫుల్లా, డీటీసీ డీఎస్పీ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

24న కుమారధార తీర్థ ముక్కోటి

తిరుమల: తిరుమలలో ఈనెల 24వ తేదీన కుమారధార తీర్థ ముక్కోటి ఘనంగా నిర్వహించనున్నారు. ఈ పర్వదినాన భక్తులు తీర్థ స్నానమాచరించి, దానధర్మాలు చేసి స్వామివారిని దర్శించుకోనున్నారు. ప్రకృతి సౌందర్యాల నడుమ కుమారధార తీర్థంలో స్నానమాచరించడాన్ని భక్తులు ప్రత్యేకంగా భావిస్తారు.

రేపు కాణిపాకంలో సామూహిక అక్షరాభ్యాసం



కాణిపాకం(యాదమరి): కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో చదువుల తల్లి సరస్వతి దేవి పుట్టిన రోజు వసంత పంచమిని పురస్కరించుకుని బుధవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించనున్నారు. స్వామివారి ఆస్థాన మండపంలో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చేపట్టనున్న కార్యక్రమానికి ఆలయ కమిటీ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశు ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు.

టికెట్ ధర రూ.200

సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులు రూ.200ల టికెట్ తీసుకోవాల్సి ఉంటుందని ఆలయ అధికారులు వెల్లడించారు. పరోక్షంగా పాల్గొనదలచిన వారు ఆన్‌లైన్ ద్వారా టికెట్ కొనుగోలు చేసి యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించి స్వామివారి సేవలో పాల్గొనవచ్చని తెలిపారు. అక్షరాభ్యాసంలో పాల్గొనే భక్తులు తమ పిల్లలకు పలక, బలపం తీసుకువస్తే పూజాసామాగ్రి ఆలయం తరపున సమకూర్చనున్నట్లు వివరించారు.

మీ ఆప్తుల అంత్యక్రియలు, నిర్యాణం సమాచారం వర్ధంతి, జయంతిల నివాళులు ప్రకటనల కోసం సంప్రదించండి.



మీ ఉన్నతికై శ్రమించిన ఆత్మీయుల జ్ఞాపకాలు, నివాళులు బంధుమిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు సమాచారం తెలియజేసే అవకాశం.

సాక్షి దినపత్రికలో అంతిమయాత్ర, శ్రద్ధాంజలి, వర్ధంతి, జ్ఞాపకార్థకూడిక తదితర ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో వున్నారు.

డిస్కౌంట్

SAKSHI

99122 20586, 97054 44179

Mail id: tptadvtsakshi@gmail.com

క్షయ నిర్మూలనే లక్ష్యం

చిత్తూరు రూరల్: క్షయ నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని డీఐఓ రవిరాజు, జిల్లా క్షయ నివారణ అధికారి వెంకట ప్రసాద్ తెలిపారు. సోమవారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ క్షయ లేని సమాజ స్థాపనే ధ్యేయంగా వ్యాధి నిరోధకత తక్కువ ఉన్నవారు, 60 ఏళ్లు పైబడిన వారు, టీబీ రోగులు, హెచ్ఐవీ ఉన్న వ్యక్తి కుటుంబ సభ్యులకు ఈ వ్యాక్సిన్ వేయనున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో ఇప్పటికే అనుమానిత కేసులను గుర్తించామన్నారు. అలాగే కుష్టు వ్యాధి గ్రస్తుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మార్చిలో చేపట్టనున్న పల్స్‌పోలియోను విజయవంతం చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు లోకేష్, రవికుమార్, జాన్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు మూడో స్థానం



వాలీబాల్ జిల్లా జట్టు

చిత్తూరు కలెక్టరేట్ : విశాఖపట్నంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీల్లో జిల్లా వాలీబాల్ పురుషుల జట్టు మూడో స్థానంలో నిలిచింది. సోమవారం అనకాపల్లి జిల్లా జట్టు పై గెలుపొంది మూడో స్థానం దక్కించుకుంది. గుడిపాల మండలం 189 కొత్తపల్లె సచివాలయం పరిధిలోని క్రీడాకారులు వాలీబాల్ పోటీల్లో ప్రతిభను చాటారు. కార్యక్రమంలో జిల్లా నుంచి డీఎస్‌డీఓ బాలాజీ, మేనేజర్ పీడీ ఉమాపతి, రెఫరీ ఇన్‌చార్జి సెల్వపాండ్యన్ పాల్గొన్నారు.

'ట్యాబ్'.. హ్యాట్సాఫ్!



ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లతో పుంగనూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు (ఫైల్)

ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి.. పోటీ ప్రపంచంలో మేటిగా నిలబడాలి.. కార్పొరేట్ స్కూళ్లను అధిగమించేలా మార్కులు సాధించాలి.. విజ్ఞాన సముపార్జనలో ముందడుగు వేయాలి.. ఇదే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మకమైన మార్పులతో విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతున్నారు. అందులో భాగంగా 8వ తరగతి విద్యార్థులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ట్యాబ్‌లను అందించారు. వాటిలో బైజూస్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసి వినూత్న కంటెంట్‌ను పిల్లలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ మేరకు ప్రభుత్వ చిత్తశుద్ధిపై విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

– పుంగనూరు





పుంగనూరులో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి (ఫైల్)

జగన్ మామయ్య గ్రేట్



ముఖ్యమంత్రి జగన్ మామయ్య మాకు యూనిఫామ్, పుస్తకాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకునేందుకు బైజూస్ యాప్‌తో కూడిన ట్యాబ్ ఇవ్వడం నమ్మలేకపోయాం. బైజూస్ ఎంతో ఉపయోగపడుతోంది. ఎప్పటికప్పుడు పాఠ్యాంశాలను అవగాహన చేసుకుంటున్నాం. 8వతరగతి విద్యార్థులకు ఇంతటి సౌకర్యాలు కల్పిస్తున్న జగన్ మామయ్య గ్రేట్.

– చంద్రహాసిని, విద్యార్థిని, పుంగనూరు.

రుణపడి ఉంటాం



విద్యతో పాటు సాంకేతిక మార్పులకు అనుగుణంగా జగనన్న సహకారంతో అందించిన ట్యాబ్‌లు ఎంతో ఉపయోపడుతున్నాయి. ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్నప్పుడు తెలియని విషయాలను తెలుసుకునేందుకు ఉపయోగపడుతున్నాయి. బైజూస్ కంటెంట్ ద్వారా ఇంగ్లిష్ బోధనను సులువుగా అర్థం చేసుకుంటున్నాం . మా మేనమామకు రుణపడి ఉంటాం.

– రూపశ్రీ, విద్యార్థిని , చాడేపల్లె

నేర్చుకోవడం సులభం



జగన్ మామయ్య ఇచ్చిన ట్యాబ్‌లతో ఎన్నో కొత్త విషయాలు తెలుసుకుంటున్నాం. బై జూస్ యాప్ ద్వారా పాఠ్యాంశాలు అవగాహన చేసుకోవడం ఎంతో సులభతరంగా మారింది. సాంకేతికంగా చిన్నతనం నుంచి మాకు ట్యాబ్‌లు అలవాటు చేయడం అభినందనీయం. థ్యాంక్యూ మామయ్యా.

– రెడ్డికిరణ్మయి, విద్యార్థిని, సోమల

సహకారం మరువలేం



పాఠశాలల్లో ఉపాధ్యాయుల బోధన చేస్తున్నారు. ఇంటికి వెళ్లగానే ట్యాబ్‌ల ద్వారా మళ్లీ పాఠాలను అవగాహన చేసుకుంటున్నాం. బైజూస్ యాప్ ద్వారా ఎంతో సులభంగా పాఠ్యాంశాలపై అవగాహన కలుగుతోంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సహకారం మరువలేం.

– మౌషీన్, విద్యార్థి, సదుం

ఉన్నత శిఖరాలకు...



జగనన్న ఇచ్చిన ట్యాబ్‌లు, బైజూస్ యాప్‌తో డిజిటల్ విద్యకు అలవాటు పడుతున్నాం. ప్రైవేటు పాఠశాలల్లో మాత్రమే డిజిటల్ విద్య లభిస్తుంది. కానీ జగనన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం, బైజూస్ యాప్ ద్వారా పాఠ్యాంశాలు నేర్పించడంతో ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు మాకు మార్గం సుగమమైంది.

– దీక్షిత , విద్యార్థిని, రొంపిచెర్ల

సంతోషంగా ఉంది



ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన, డిజిటల్ విద్యను ఉచితంగా అందించడం సంతోషంగా ఉంది. బైజూస్ పాఠాలు కొనాలంటే మా ఆర్థిక స్తోమత చాలదు. కానీ ట్యాబ్‌లు, బైజూస్ పాఠాలు కలిపి ఉచితంగా అందిస్తున్న జగన్ మామయ్య ఆశయాలు నేరవేరుస్తా. ఉన్నతంగా చదువుకుంటా.

– సింధుప్రియ, విద్యార్థిని, పులిచెర్ల

ప్రైవేట్ బడుల్లో బడుగు బిడ్డలకు రిజర్వేషన్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉచితంగా 25 శాతం సీట్లు కేటాయించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమగ్రశిక్ష శాఖ ఏపీసీ పెద్దిరెడ్డి వెంకటరమణారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం లోని 12(1)(సి) కింద ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలు ఈ నెల 20వ తేదీలోపు ఠీఠీఠీ. ఛిట్ఛ.్చఞ జౌఠి. జీు పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. విద్యార్థులు సైతం అదే పోర్టల్‌లో ఈ నెల 23 నుంచి మార్చి 14వ తేదీ వరకు వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. తొలి విడతలో లాటరీ విధానంలో ఎంపికయ్యే విద్యార్థుల వివరాలను ఏప్రిల్ 1వ తేదీన ప్రచురిస్తారని తెలిపారు. ఏప్రిల్ 2 నుంచి 10వ తేదీ వరకు విద్యార్థుల ఎంపికలను ధ్రువీకరించనున్నట్లు చెప్పారు. రెండో విడత లాటరీలో ఎంపికైన విద్యార్థుల వివరాలను ఏప్రిల్ 15వ తేదీన ప్రచురిస్తారని వెల్లడించారు. ఎంపికైన విద్యార్థుల ప్రవేశాలను ఏప్రిల్ 16 నుంచి 23వ తేదీ వరకు ధ్రువీకరించనున్నట్లు వివరించారు.

భూ ఆక్రమణపై ఫిర్యాదు



తహసీల్దార్ లోకేశ్వరరావుకు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

గంగవరం : మండలంలోని ఏడూరులో జగనన్న కాలనీకి కేటాయించిన భూమిని కొందరు ఆక్రమించారంటూ గ్రామస్తులు ఆరోపించారు. సోమవారం ఈ మేరకు తహసీల్దార్ లోకేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 1061/3లోని 3 ఎకరాల్లో జగనన్న కాలనీ ఏర్పాటు చేసి గ్రామంలోని పేదలకు స్థలాలు కేటాయిస్తామని అధికారులు గతంలో హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అదే భూమి ఇప్పుడు కబ్జాకు గురైందని, వెంటనే సదరు భూమిని స్వాధీనం చేసుకుని పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. దీనిపై తహసీల్దార్ స్పందిస్తూ విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఉపాధ్యాయుడిపై వేటుకు చర్యలు

చిత్తూరు కలెక్టరేట్ : విద్యార్థినులతో అసభ్య ప్రవర్తించి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఉపాధ్యాయుడిపై వేటు వేసేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు వి.కోట మండలం చింతమాకులపల్లె జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు, తల్లిదండ్రుల కమిటీ సభ్యుల నుంచి డీఈఓ కార్యాలయానికి ఈ నెల 9వ తేదీన లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు అందాయి. వాటిని విచారించిన అధికారులు సదరు ఇంగ్లిష్ టీచర్ సుబ్రమణ్యాన్ని సస్పెండ్ చేసేందుకు సోమవారం నివేదికను సిద్ధం చేసి డీఈఓకు పంపించారు.

రోడ్డు ప్రమాదంలో గర్భిణి మృతి



హరిప్రియ మృతదేహం

రొంపిచెర్ల : మండలంలోని పెద్దగొట్టిగల్లు శివాలయం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ గర్భిణి మృతి చెందింది. వివరాలు.. బొడిపాటివారిపల్లె పంచాయతీ కేఎన్ కురవపల్లెకు చెందిన హరిప్రియ(24)కు పీలేరు మండలం కవాలిపల్లెకు చెందిన గణేష్‌తో 2022లో వివాహమైంది. ప్రస్తుతం ఆమె 7 నెలల గర్భిణి. ఈ నెల 13,14 తేదీల్లో ఆమె అన్నకు పెళ్లి జరగనుంది. ఇందుకోసం రెండు రోజుల క్రితమే పుట్టింటికి వచ్చింది. ఈ క్రమంలో పెళ్లికి నగలు కొనుగోలు చేసుకునేందుకు భర్తతో కలిసి ద్విచక్రవాహనంపై పీలేరుకు బయలుదేరింది. మార్గంమధ్యలో తిరుపతి నుంచి రాయచోటికి వెళుతున్న జీపు వెనకనుంచి వేగంగా ఢీకొంది. దీంతో హరిప్రియ అక్కడికక్కడే మరణించింది. ఆమె భర్త గణేష్ తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. క్షతగాత్రుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హరిప్రియ మృతితో పెళ్లింట విషాదం అలుముకుంది. మృతురాలి కుటుంబీకులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు.

మొగిలి ఘాట్‌లో టాటా ఏస్ బోల్తా



బోల్తాపడిన వాహనం వద్ద స్థానికులు

బంగారుపాళెం : మండలంలోని మొగిలి ఘాట్ వద్ద చెన్నై–బెంగళూరు జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం టాటా ఏస్ వాహనం బోల్తా పడింది. పలమనేరు నుంచి చిత్తూరు వైపు చెండుమల్లెపూల లోడుతో వెళుతున్న వాహనం అదుపు తప్పడంతో ప్రమాదం జరిగింది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని రహదారికి అడ్డంగా పడిన వాహనాన్ని పక్కకు తొలగించారు. ఈప్రమాదంలో డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డాడు.

కర్ణాటక మద్యం పట్టివేత



నిందితుడితోపాటు మద్యం బాటిళ్లను చూపుతున్న పోలీసులు

చిత్తూరు కార్పొరేషన్: రైలులో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం సీసాలను జీఆర్‌పీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం చిత్తూరు రైల్వేస్టేషన్‌లో శేషాద్రి ఎక్స్‌ప్రెస్‌ను తనిఖీ చేస్తుండగా బెంగళూరు నుంచి చీరాలకు వెళుతున్న ప్రయాణికుడు అశోక్ అనే వ్యక్తి నుంచి 74 మద్యం సీసాలు, మహమ్మద్ ఇలియాస్ నుంచి 28 బాటిల్స్‌ను స్వాధీన చేసుకున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

హత్య కేసులో నిందితుల అరెస్ట్



నిందితుల అరెస్టు చూపుతున్న పోలీసులు

నగరి : పట్టణ పరిధిలోని నెత్తం కండ్రిగ లక్ష్మీపురంలో ఈ నెల 3వ తేదీన వాటర్‌ప్లాంట్ యజమాని ఎం.జగదీష్‌ను గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో నరికి చంపిన విషయం విధితమే. ఈ కేసును నగరి పోలీసులు 9 రోజుల్లో ఛేధించారు. హత్యలో పాత్రధారులైన నెత్తం కండ్రిగకు చెందిన సుధాకర్ (40), సత్యవేడు మండలం దాసుకుప్పానికి చెందిన మురళి (37), తిరువళ్లూరు రామదాసుపురానికి చెందిన యస్.మగేష్ (40), తిరుపాచూరుకు చెందిన ఎ.అజిత్ (27), కడంబత్తూరు అదిగాత్తూరుకు చెందిన హరిహరన్‌కుమార్ అలియాస్ వసంత్ (23), సూట్‌సూరి (20) రాజముత్తు (24), మనవాల్‌నగర్‌కు చెందిన జయశంకర్ బాలాజీ (24)లను అరెస్ట్ చేశారు. సోమవారం నిందితుల అరెస్టు చూపించారు. డీఎస్పీ నరసింహమూర్తి కథనం మేరకు.. హత్య జరిగిన స్థలాన్ని పరిశీలించే సమయంలో స్థానికులు అందించిన సమాచారం మేరకు సుధాకర్ అనే వ్యక్తిపై అనుమానంతో పోలీసులు విచారణ చేపట్టారు. సోమవారం ఉదయం గుండ్రాజుకుప్పం డంపింగ్ యార్డు వద్ద అనుమానితుడిని, అతనితో ఉన్న ఏడుగురిని అదుపులో తీసుకున్నారు. సుధాకర్‌ని విచారించగా అసలు సంగతి బయటపడింది. జగదీష్ ఇంటిపై సుధాకర్ తన భార్యా పిల్లలతో కలిసి అద్దెకు నివసించేవాడు. ఈ క్రమంలోనే జగదీష్ తాను కొత్తగా కడుతున్న ఇంటికి సుధాకర్‌నే ఎలక్ట్రీషియన్‌గా పెట్టుకున్నాడు. ఆ సమయంలో జగదీష్‌కు సుధాకర్ భార్య సుమతితో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ విషయం బయటపడడంతో సుధాకర్‌కు జగదీష్‌కు మధ్య గొడవలు మొదలయ్యాయి. స్థానిక పెద్దలు పంచాయితీ పెట్టినా ఫలితం లేకపోవడంతో విడాకుల కోసం సుధాకర్ పుత్తూరు సివిల్ కోర్టులో కేసు వేశాడు. ఈ క్రమంలోనే జగదీష్‌పై కక్ష పెంచుకుని చంపేయాలని నిర్ణయించుకున్నాడు. తనకు వరుసకు సోదరుడైన మురళితో జగదీష్‌ను చంపేందుకు రూ.10 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఆ మేరకు మురళి తన సన్నిహితుడైన మగేష్ ద్వారా తమిళనాడుకు చెందిన అజిత్, హరిహరన్, వసంత్, సూరి, ముకేష్‌లను రంగంలోకి దింపి హత్యకు పథక రచన చేశాడు. 3వ తేదీన అందరూ కలిసి జగదీష్ ఇంటి పరిసరాల్లో కాపు కాశారు. వారందరూ జగదీష్ ఇంటికి పరిసరాల్లోని పలు ప్రాంతాల్లో కాపుకాసారు. జగదీష్ కారు దిగి ఇంటికి వెళ్లే సమయంలో అక్కడే పొదల చాటున దాక్కున్న వసంత్ వేటకత్తితో దాడి చేసి హతమార్చాడు. నిందితుల నుంచి పోలీసులు రూ.1.37 లక్షల నగదు, సెల్‌ఫోన్లు, వేటకత్తిని స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరుపరిచారు. కేసును త్వరితగతిన ఛేదించిన సీఐ సురేష్, సిబ్బందిని డీఎస్పీ ప్రశంసించారు. . కేసును త్వరగా ఛేధించిన సీఐ సురేష్‌ను డీఎస్పీ ప్రశంసించారు.

ట్రాక్టర్ కింద పడి యువకుడి మృతి



మనోజ్ మృతదేహం

బంగారుపాళెం: మండలంలోని కూర్మాయిపల్లె వద్ద సోమవారం ట్రాక్టర్ కింద పడి ఓ యువకుడు మృతి చెందినట్లు ఏఎస్ఐ మల్లప్ప తెలిపారు. వివరాలు .. యాదమరి మండలం గుట్టకిందఊరుకు చెందిన చిట్టిబాబు కుమారుడు మనోజ్‌కుమార్(19) తమ ఇంటి నిర్మాణ పనుల కోసం జల్లి తీసుకు వచ్చేందుకు సొంత ట్రాక్టర్‌పై బంగారుపాళెం మండలం బోడబండ్లకు వచ్చాడు. జల్లిలోడుతో స్వగ్రామానికి వెళుతుండగా అతి వేగం కారణంగా అదుపు తప్పి బోల్తా పడింది. ట్రాక్టర్ నడుపుతున్న మనోజ్ కుమార్ కిందపడి చక్రం పైకి ఎక్కేయడంతో అక్కడికక్కడే మరణించాడు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బంగారుపాళెం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED STAFF
తిరుపతి పట్టణం నందు ప్రముఖ కార్పొరేట్ ఫెర్టిలిటీ సెంటర్ నందు పనిచేయుటకు ఈ క్రింది అనుభవం గల సిబ్బంది అర్జెంటుగా కావలెను.
◆ రిసెప్షనిస్ట్‌లు ◆ స్టాఫ్‌నర్సులు ◆ ఆఫీస్ బాయ్స్
◆ అకౌంటెంట్‌లు ◆ ల్యాబ్ టెక్నీషియన్లు ◆ ఫెసిలిటీ మేనేజర్
◆ ఫార్మసిస్ట్‌లు ◆ ఫ్లోర్ మేనేజర్లు ◆ ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్
◆ కౌన్సిలర్లు ◆ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు
వివరములకు సంప్రదించవలసిన నెంబరు
9849330660 (ఉ.10గం॥ల నుండి సా.6గం॥ల మధ్య)

WANTED
Office Staff Work. : Receptionist Cashier
Females wanted
Salary: 15000 to 20000
PERUMAL STAR ENTERPRISES, TIRUPATI
Contact No :8125187857

WANTED TEACHERS
TGT:
• SCIENCE : 2
• ENGLISH : 1
• TELUGU : 1
• COMPUTER SCIENCE : 1
• YOGA : 1
KG:
• KG TEACHER : 1
OFFICE
• CLERK
Remuneration : as per 6th pay commission or more
Eligible candidates can send your resume to us on or before 03-03-2024
The Correspondent
SRICITY CHINMAYA VIDYALAYA SENIOR SECONDARY SCHOOL
410 - North, 5th Street, SRICITY, A.P. - 517 646
sricitychinmayavidyalaya@gmail.com
www.chinmayavidyalayaschennai.com
Cont: 7995226141, 8919760536

WANTED
Faculty for
MS Office
C & C ++
JAVA Pythan
DBMS Tally
ATN's DEGREE COLLEGE
31, Sarojinidevi Road, TIRUPATI.
9963053520, 9848789698

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629

DISTANCE EDUCATION
B.A, B.Com (Gen/Comp.Sci), B.Sc., Poly Diploma, B.Tech, M.Tech, MBA (All) కోర్సు లందు Lateral Entry (Discontinue/Failed Students UGC) గుర్తింపు పొందిన యూనివర్సిటీ ద్వారా పై కోర్సులు పూర్తి చేసుకునే అవకాశం. సంప్ర: 8247457565

ONE / TWO SITTING
3 Monthలో B.Com, B.Sc, BCA, Diploma, B.Tech, B.Ed, Nursing, Ph.D (All), Aarya Academy, Contact Cell: 93936 22612.

Real Estate

PLOT FOR SALE

Services

TOURS & TRAVELS
చార్ ధాం యాత్ర 01-06-2024 3tier AC, 16రో॥ రైలు, బస్ ప్రయాణం. ఒక్కొరికి 32 వేలు, అమర్నాథ్ యాత్ర 26-06-2024 3tier AC రైలు,బస్ ప్రయాణం 17రో॥ఒక్కొరికి 35వేలు.ST ట్రావెల్స్.9885853240

BUSINESS SERVICE

BUSINESS OFFER
మేము మీ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. అలాగే ఏజెంట్లను కూడా ఆహ్వానిస్తున్నాము. 9092692403

Wanted
Job Vacancies Reliance Smart Greamspet, Chittoor Interview Date:16.02.2024, Cell: 6301620368, 9392921810.

ప్రముఖ Govt.(R) కి మండలాల వారిగా పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. అ:10th-డిగ్రీ, జీ:22,000-30,000, ట్రైనింగ్ ఇవ్వబడును. ✆ 8008830057.

వైభవ్ గ్రాండ్, రేణిగుంటలో పనిచేయుటకు కెప్టెన్, క్యాషియర్, రూం బాయ్స్, రూం మేనేజర్స్, వెయిటర్స్ కావలెను. సంప్ర: 9182282880.

తిరుపతిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు Junior Accountant, Marketing మేనేజర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్,Tele Callersకావలెను. 9741163131, 9676329827.

VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15000 - 40000, ఫ్రీ రూం+భోజనం HYD. PH: 7995365999.

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact
9705444178
9951602970

గమనిక